www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**22T(A)**

# SOCIAL STUDIES, Paper - II

*(Telugu version)*

**Parts A and B**

*Time : 2 hrs. 45 min.]* *[Maximum Marks : 40*

**సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు వ్రాయడానికి 2.30 గంటలు కేటాయించబడింది.
2. **పార్టు – A** ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు వ్రాయాలి.
3. **పార్టు – A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకెళ్ళవచ్చు.
4. **Map** మరియు **Part -B** (బిట్ షీట్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

www.sakshieducation.com

---

## Part - A

*Time : 2 hours* *Marks : 30*

### SECTION - I

*4×1=4*

**సూచనలు :**

(i) అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి.

(ii) ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

**1.** 'తీవ్ర ఆర్థిక మాంద్యము' అనగా నేమి?

**2.** వియత్నాం యుద్ధంలో అమెరికా ఎందుకు జోక్యం చేసుకుంది?



www.sakshieducation.com

www.sakshieducation.com


3. సంకీర్ణ ప్రభుత్వాలు అనగా నేమి?

4. నైజీరియాలో వ్యవసాయ రంగం మీద చమురు వెలికితీత ఎలాంటి ప్రభావం చూపింది?

## SECTION - II


*5×2=10*

**సూచనలు :** *(i)* క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

5. భారతదేశంలో ఈనాడు సంక్షేమ రాజ్యమునకు సంబంధించిన ఏయే అంశాలు అమలులో ఉన్నాయి?

6. క్రింది పటమును పరిశీలించి యిచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.



1. నైజీరియాను వలసీకరించిన దేశం ఏది?
2. ఆగ్నేయ నైజీరియాలో అధికంగా యున్న ప్రజలు ఏ తెగకు చెందినవారు?

7. ఈ క్రింది సమాచారం ఆధారంగా ఒక కమ్మీ చిత్రాన్ని గీయండి.

| సంవత్సరాలు : | 1951-60 | 1961-70 | 1971-80 | 1981-90 | 1991-2000 |
|---|---|---|---|---|---|
| రాజ్యాంగ సవరణలు : | 7 | 15 | 22 | 22 | 16 |

8. ప్రపంచ శాంతి పరిరక్షణకు కొన్ని సూచనలు వ్రాయండి.

9. భారతదేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు అవలంబించడం వలన కలిగిన ఫలితాలేమిటి?


www.sakshieducation.com

www.sakshieducation.com



## SECTION - III

4×4=16

**సూచనలు :** *(i)* క్రింది నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

**10. (A)** 20 వ శతాబ్దంలో సంభవించిన ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధకాంక్షను ఎలా ప్రభావితం చేశాయి

**(లేదా)**

**(B)** భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల గురించి ఒక వ్యాసం వ్రాయండి.

**11. (A)** "వియత్నాం యుద్ధంలో అమెరికా చాలా క్రూరంగా ప్రవర్తించింది." వ్యాఖ్యానించండి.

**(లేదా)**

**(B)** "సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగు పరచడం, పర్యవేక్షించడం సాధ్యమవుతుంది." దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానమును సమర్థించండి.

**12. (A)** మీకివ్వబడిన డేటా ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| | |
|---|---|
| మంఛూ రాజవంశ పతనం | 1911 |
| సన్-యెట్-సెన్ మూడు సిద్ధాంతాలు | సన్-మిన్-చుయి |
| చైనా ప్రజల గణతంత్ర రాజ్యం అవతరణ | 1949 |
| నాపాలం | ప్రాణాంతకమైన బాంబు |
| ఏజెంట్ ఆరెంజ్ | మొక్కల వినాశకారి |
| ఐక్య వియత్నాం | 1975 |
| ఖండాంతర ఆఫ్రికా వాదం | క్వామెన్ క్రూమా |
| నైజీరియా పర్యావరణ వాది | కెన్-సారో-వివా |
| ప్రజాస్వామ్య నైజీరియా ప్రభుత్వం | 1999 |

**ప్రశ్నలు :**

*(a)* మంచూ రాజవంశ పాలన కలిగిన దేశం ఏది?

*(b)* ఆధునిక చైనా నిర్మాతగా ఎవరిని పరిగణిస్తారు?

*(c)* నైజీరియాకు చెందిన ప్రముఖ మానవహక్కుల కార్యకర్త, పర్యావరణవాది ఎవరు?

*(d)* ఖండాంతర ఆఫ్రికా వాదం అనగా నేమి?

**(లేదా)**



www.sakshieducation.com


**B**

www.sakshieducation.com



**(లేదా)**

**(B)** క్రింది గ్రాఫ్‌లోని సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.




**ప్రశ్నలు :** (1) ఏ సంవత్సరంలో సైనిక వ్యయం అధికంగా వుంది? ఎందుకు?

(2) ఒక దేశ అభివృద్ధిని ఆయుధపోటీ ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

**13. (A)** మీకిచ్చిన ప్రపంచపటంలో ఈ క్రింద ఇవ్వబడిన ప్రాంతాలను గుర్తించండి.

(1) ఐక్యరాజ్య సమితి కేంద్ర స్థానం కలిగియున్న దేశం

(2) మొట్టమొదటి కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పడిన దేశం

(3) అణుబాంబుల దాడికి గురయిన మొదటి దేశం

(4) ముస్సోలినీ మాతృదేశం

**(లేదా)**

**(B)** (1) ఈజిప్ట్

(2) ఇండోనేషియా

(3) బ్రిటన్

(4) చైనా



www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

www.sakshieducation.com

**22T(B)**

# SOCIAL STUDIES, Paper - II

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2 hrs. 45 min.]** **[Maximum Marks : 40**

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి ***Part-B*** ప్రశ్న పత్రాన్ని ***Part-A*** జవాబు పత్రానికి జతచేయుము.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10***

### SECTION - IV

www.sakshieducation.com

**సూచనలు :**

*1.* సరి అయిన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒకదానిని Capital Letters ద్వారా బ్రాకెట్ నందు గుర్తించుము.

*2.* ప్రతి ప్రశ్నకు ½ మార్కు కేటాయించడమైనది.

*3.* కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.

*4.* అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

**14.** సమాచార హక్కు చట్టంను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సంవత్సరం [ ]

(A) 2003 (B) 2005

(C) 2007 (D) 2009

**15.** మైటై భాషలో మైరాపైబీ అనగా [ ]

(A) కాగడాలు పట్టుకున్న వాళ్ళు (B) కత్తులు పట్టుకున్న వాళ్ళు

(C) జెండాలు పట్టుకున్న వాళ్ళు (D) కొరడాలు పట్టుకున్న వాళ్ళు



www.sakshieducation.com

www.sakshieducation.com



16. బ్రిటీష్ మహిళలకు ఓటు హక్కు ఎప్పుడు లభించింది? [ ]

(A) 1915 (B) 1918

(C) 1946 (D) 1948

17. 1870 లో బిస్మార్క్ ఈ దేశాన్ని ఒంటరిని చేయాలని చూశాడు. [ ]

(A) రష్యా (B) ఇంగ్లాండు

(C) ఫ్రాన్సు (D) జపాన్

18. చిట్టచివరి జార్ [ ]

(A) నికోలస్ – I (B) నికోలస్ – II

(C) పీటర్ ద గ్రేట్ (D) అలెగ్జాండర్ – II

www.sakshieducation.com

19. ఎనేబ్లింగ్ యాక్ట్ చేయబడిన సంవత్సరం [ ]

(A) 1931 (B) 1933

(C) 1935 (D) 1937

20. ఏ దేశ రాజ్యాంగ ప్రవేశిక "ప్రభుత్వం అన్నది ప్రజల పవిత్ర నమ్మకం" అని పేర్కొంది? [ ]

(A) నేపాల్ (B) జర్మనీ

(C) జపాన్ (D) ఇండియా

21. ఈ క్రింది వానిలో ఏది భారతదేశ రాజ్యాంగానికి అనువర్తింపబడు అంశం? [ ]

(A) ఒకే న్యాయ వ్యవస్థ

(B) పౌర, నేర అంశాలలోని మౌలిక చట్టాలలో సారూప్యత

(C) అఖిల భారత సివిల్ సర్వీస్

(D) పైవన్నియూ

www.sakshieducation.com

www.sakshieducation.com


22. గ్రీన్‌పీస్ ఉద్యమ ప్రారంభానికి కారణము [ ]

(A) అలస్కా దగ్గర సముద్ర గర్భంలో అమెరికా చేపట్టిన అణుపరీక్షలు

(B) USA మరియు USSR మధ్య ప్రచ్ఛన్న యుద్ధము

(C) జాతి వివక్షత

(D) సైనిక వాదము

23. ఐక్యరాజ్య సమితి ఏర్పడినప్పుడు దాంట్లో సభ్య దేశాల సంఖ్య [ ]

(A) 50
(B) 52
(C) 53
(D) 54

www.sakshieducation.com

24. భారతదేశపు చివరి వైస్రాయ్ [ ]

(A) వావెల్
(B) హార్డింజ్
(C) మౌంట్ బాటెన్
(D) హేస్టింగ్స్

25. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం పట్ల సానుభూతి ప్రదర్శించిన బ్రిటీష్ రాజకీయ పార్టీ [ ]

(A) కన్జర్వేటివ్ పార్టీ
(B) లేబర్ పార్టీ
(C) రిపబ్లికన్ పార్టీ
(D) డెమొక్రటిక్ పార్టీ

26. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు నిరాహార దీక్ష చేసిన నాయకుడు [ ]

(A) జవహర్‌లాల్ నెహ్రూ
(B) వల్లభభాయ్ పటేల్
(C) అంబేద్కర్
(D) గాంధీజీ

27. చైనాను సైనిక దేశంగా మలచడానికి ప్రయత్నించినది [ ]

(A) చియాంగ్ కైషేక్
(B) సన్-యెట్-సెన్
(C) మావో జెడాంగ్
(D) జి జిన్‌పింగ్


www.sakshieducation.com

www.sakshieducation.com



**28.** ఆడపిల్లల పాదాలను కట్టివేయడం అనే దురాచారం ఈ దేశంలో ఉండేది. [ ]

(A) చైనా (B) సౌదీ అరేబియా

(C) ఇజ్రాయిల్ (D) ఇటలీ

**29.** వియత్నాం దేశం ఏ ఖండంలో ఉంది? [ ]

(A) ఉత్తర అమెరికా (B) దక్షిణ అమెరికా

(C) ఆసియా (D) ఆఫ్రికా

**30.** నానాజాతి సమితిలో చేరడానికి ఆహ్వానించబడని దేశాలు [ ]

(A) ఇంగ్లండ్, ఫ్రాన్సు (B) చైనా, రష్యా

(C) జర్మనీ, రష్యా (D) ఫ్రాన్సు, జర్మనీ

**31.** క్రింది వానిలో కొత్త ఒప్పందం (న్యూ డీల్) కు సంబంధించిన అంశము [ ]

(A) మాంద్యానికి గురైనవారికి పునరావాసం కల్పించడం

(B) ఆర్థిక సంస్థల సంస్కరణ

(C) ఆర్థిక పరిస్థితి కోలుకోవడానికి చర్యలు చేపట్టడం

(D) పైవన్నీ

www.sakshieducation.com

**32.** క్రింది వారిలో భారత రాజ్యాంగ సభ సభ్యులు కానివారు [ ]

(A) జవహర్‌లాల్ నెహ్రూ

(B) సర్దార్ వల్లభ్‌బాయి పటేల్

(C) సరోజినీ నాయుడు

(D) మహాత్మా గాంధీ

**33.** ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి [ ]

(A) రంజన్ గొగోయ్ (B) దీపక్ మిశ్రా

(C) మదన్ లోకూర్ (D) P.N. భగవతి






www.sakshieducation.com

*Attach MAP to the main answer book of Part A*

www.sakshieducation.com




www.sakshieducation.com